హస్టల్లోని 9వ రూమ్ నెంబర్ హాలులో పెచ్చులూడిన హాస్టల్ గది

- కూలడానికి సిద్ధంగా తరగతి గదులు
- డోర్లు లేని మరుగుదొడ్లు..
- బిక్కుబిక్కుమంటూ పాఠాలు వింటున్న విద్యార్థులు
- శిథిలావస్థలో ధర్మవరం బీసీ హాస్టల్
- మరమ్మతు చేయాలని వేడుకోలు

పెచ్చులూడుతున్నయ..

ఇటిక్యాల, ఆగష్టు 25 ప్రభాతవార్త: మండలంలోని ధర్మవరం గ్రామంలోని బీసీ బాలుర హాస్టల్ గదులు శిథిలావస్థకు చేరాయి. ప్రతి సంవత్సరం వర్షాలు కురిసిన సమయంలో గదులు పడిపోయే ప్రమాదం చోటు చేసుకున్నది. హాస్టళ్లలోని రూమ్ నెంబర్ 9వ గది హాలులో పైకప్పు పెచ్చులూడింది. దీంతో ముందు జాగ్రత్తగా వార్డెన్ జయరాం నాయక్ విద్యార్థులను వేరే గదిలో ఉంచారు. అంతేకాక మరో గది కూడా వర్షాలకు గోడ ఇంకి ఆ గోడ వల్ల హాస్టల్ విద్యార్థులు బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. అయితే ఈ హాస్టల్‌ను 25ఏళ్ల క్రితం నిర్మించడంతో హాస్టల్ భవనంలోని ప్రస్తుతం కొన్ని గదులు శిథిలావస్థకు చేరుకున్నాయి. హాస్టల్ భవనం విద్యార్థుల గదులకు సరియైన కిటికీలు, ఫ్యాన్లు, బాత్రూములకు తలుపులు లేని పరిస్థితి నెలకొంది. ప్రస్తు తానికి హాస్టల్ వార్డెన్ జయరాం నాయక్ విద్యార్థుల గదులకు తలుపులు ఏర్పాటు చేసేందుకు 5 గదులకు తలుపులను తెప్పించారు. అలాగే తలుపులు లేని బాత్రూములకు కూడా తలుపులు బిగిచ్చేందుకు కూడా ఆర్డర్ ఇచ్చి తెప్పిస్తు న్నట్లు వార్డెన్ తెలిపారు. హాస్టల్ భవనానికి కలర్‌లు వేయకపోవడంతో అలాగే కొన్ని గదులలోని గోడలకు పెచ్చు లూడిన స్థానంలో సిమెంటుతో పనులు చేయించడం వల్ల హాస్టల్‌లోని ప్రతి గది కూడా వెలుతురు లేక చీకటిగా కనిపిస్తు న్నాయి. కాగా జోగులాంబ గద్వాల జిల్లా నుండి వివిధ మండలాలకు చెందిన విద్యార్థులు 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు కూడా ఈ హాస్టల్లో ఉండి చదువు కుంటుండగా 150 మందికి పైగా విద్యనభ్య సిస్తున్నారు. హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం జిల్లాకు చెందిన మంత్రులు, స్థానిక అలంపూరు ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాది కారులు ప్రత్యేక చొరవ తీసుకుని శిథిలావస్థకు చేరుకుంటున్న గదులను అలాగే పెచ్చులూడిన గదులకు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు. అలాగే మౌలిక వసతులను కల్పించేందుకు నిధులు మంజూరు చేయాలనివిద్యార్థులు కోరుకుంటున్నారు.

25 ఏళ్ల క్రితం నిర్మించిన ధర్మవరం బిసి బాలుర హస్టల్ భవనం

ప్రతిపాదనలు పంపాం..

ధర్మవరం బీసీ బాలుర హస్టల్‌లో 150 మందికి పైగా విద్యా ర్థులు ఉంటూ చదువుకుంటున్నారు. 25 ఏళ్ల క్రితం పైగా నిర్మిం చిన హాస్టల్ భవనం కావడంతో కొన్ని గదులు పెచ్చులూడాయి. 9వ గది హాలులో పెద్దగా పెచ్చులూడిన సందర్భంగా విద్యార్థులు ఆ గదిలో ఉంచకుండా వేరే గదిలో ఉంచాం. హాస్టల్ గదులకు, బాత్రూములకు తలుపులను తెప్పిస్తున్నాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి హాస్టల్లో ఉన్న సమస్యలు, గదుల నిర్మాణం,తాగునీరు, మరుగుదొడ్లు,బాత్రూములకు తలుపులు, గదుల కిటికీలు, తలుపులు ఏర్పాటు రంగుల వంటి పనుల కోసం జిల్లా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు తయారు చేసి పంపంచాం.

- జయరాంనాయక్, హాస్టల్ వార్డెన్

వర్షాలకు హాస్టల్ గదికి వర్షపు తేమ, కిటికి కింద పెచ్చులూడిన గోడ

తలుపులు లేని బాత్రూములు

మహబూబ్‌నగర్

వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

స్థానిక సంస్థల్లో

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

సభ్యత్వ నమోదు సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

- సభ్యత్వాల నమోదు యజ్ఞంలా చేపట్టాలి
- పార్టీ బలపడితేనే రాబోయే రోజుల్లో బిజెపికి తెలంగాణ అధికారం
- ఒక్కో కార్యకర్త 100 సభ్యత్వాలు చేయించాలి
- పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కార్యకర్తలకు ఎంపి అరుణమ్మ దిశానిర్ధేశం

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 25 ప్రభాతవార్త : క్షేత్ర స్థాయిలో కార్యకర్తలే పార్టీకి బలం బలగం అని, సభ్యత్వాల నమోదు క్రియాశీలకంగా చేపట్టాలని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణమ్మ దిశ నిర్దేశం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యశాల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వాలపై దిశానిర్దేశం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యశాల సమా వేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వాలపై దిశాని ర్దేశం చేశారు. పార్టీ ఇచ్చిన సూచనల మేరకు కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ బిజెపి సభ్యత్వాలను మరింత పెంచాలన్నారు. సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త అంకిత భావంతో పని చేయాలని, ఒక్కొక్కరు సుమారు 100 మందికి పార్టీ సభ్యత్వం ఇప్పించాలన్నారు. స్థానిక సంస్థల్లో -మిగతా4లో..

చాకలి ఐలమ్మ భూమి, విముక్తి కోసం పోరాటం చేసిన మహనీయురాలు

- అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ
- ఉప్పునుంతలలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ఉప్పునుంతల,ఆగష్టు 25 ప్రభాతవార్త: దొరలను ఎదిరించి భూమికోసం, భుక్తికోసం విముక్తి కోసం పోరాటం చేసిన మహనీయురాలు సాకలి ఐలమ్మని అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తా సమీపంలోని అచ్చంపేట ప్రధాన రహదారిలో సాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను రజక సంఘంతో పాటు పలు సంఘాల ప్రతినిధులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అంతకు ముందు జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తిరాలని హక్కుల సాధన కోసం తిరుగుబాటు చేసిన మహనీయురాలని ఆమె ఆశయ సాధన, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. 130 సంవత్సరాల క్రితం జన్మించిన చాకలి ఐలమ్మ పాలకుర్తి ప్రాంతంలో కమ్యూనిస్టుల సిద్ధాంతాలపై పోరాటం చేసిన మహనీయురాలని అలాంటి వీరవనిత ఆశయాలను కొనసాగించాలని అన్నారు. రజక సంఘాలు కోరిన డిమాండ్లపై స్పందిస్తూ రజకులను ఎస్సీల జాబితాలో కలిపే ప్రతిపాదనపై ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్తారని హామీ ఇచ్చారు. మండల స్థాయిలో కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం స్థలం చూసుకుంటే నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాలలో రజకులకు దోభీ ఘాట్లు, వాహనాల సౌకర్యం తదితర అంశాలపై చర్చించి విడతల వారిగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విగ్రహదాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా. మోపతయ్య చేసిన కృషి అభినందనీయమని ఇలాంటి దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

రజకుల సమస్యలపై ఏకరువు: గ్రామాలలో మంచి, చెడు పనులకు తాము ముందుండి పనిచేసే తప్ప ఏ కార్యక్రమాలు జరిగినా మేమే ఉండాల్సి వస్తుందని మేము అన్ని రంగాల్లో వెనుక బడిపోయామని రజక సంఘం గౌరవ అధ్యక్షులు వెల్టూరు గ్రామానికి చెందిన ఋషిరాజు మల్లయ్య ఆవిష్కరణ కార్యక్రమంలో పలు సమస్యలపై ఎమ్మెల్యే ముందు ఏకరువు పెట్టారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్పించాలని, గ్రామాలలో దోభిగాట్లు, వాహన సౌకర్యాలు, మండల స్థాయిలో కమ్యూనిటీ భవనం నిర్మించాలని, అదేవిధంగా జీవనోపాధి కోసం బ్యాంకుల ద్వారాగాని, బిసి కార్పోరేషన్ ద్వారాగాని రజకులకు వాషింగ్ మిషన్లు తదితర అంశాలపై ఏకరువు పెట్టారు.

అంబేద్కర్‌కు పూలమాల వేసిన ఎమ్మెల్యే: ఉద్యమ స్ఫూర్తిరాలు చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా. మోపతయ్య, మాజీ ఎంపిపి అరుణ నరసింహారెడ్డి, మాజీ జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, కొత్త చిన్నజంగిరెడ్డి, రజక సంఘం రాష్ట్ర నాయకులు మొగ్గ అనిల్‌కుమార్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు పెబ్బేటి నిరంజన్, రజక సంఘం మండల అధ్యక్షుడు గుడ్లనర్వ లక్ష్మయ్య, రజక సంఘం గౌరవ అధ్యక్షులు బూషిరాజు మల్లయ్య, రజక సంఘం జిల్లా నాయకులు రేవల్లి కాశన్న, రజక సంఘం వంగూరు అధ్యక్షులు శ్రీనివాసులు, ఉప్పునుంతల మండలంలోని వివిధ గ్రామాల రజక సంఘాల సభ్యులు, ఉప్పునుంతల రజక సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

దశాబ్ద కాలంలో విధ్వంసం

- విద్యా, వైద్యం అటకెక్కింది
- తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ప్రజాపాలన
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 25 ప్రభాతవార్త: దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై మండి పడ్డారు. పదోన్నతి పొందిన వ్యాయామ విద్యా ఉపాధ్యాయుల సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సమయంలో అందరిలోను స్ఫూర్తిని నింపి, ముందుండి ఉద్యమాన్ని నడిపించిన వారిలో మీరు ముందు వరుసలో ఉన్నారని, ముఖ్యంగా విద్యార్థులు ఎన్నో ఆశలు ఆకాంక్షలు పెట్టుకుని ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాకారం చేసుకున్నారని, కానీ విద్య, వైద్యం, ఉపాధి అటకెక్కిందని, ఆంధ్ర కాంట్రాక్టులకే నిధులు మళ్ళించారని ఆయన ఆరోపించారు. కానీ మార్పుకోరి ప్రజా ప్రభుత్వ అవసరం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవడానికి ఎంతో కష్టపడ్డారని, వారి ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే విధంగా అభివృద్ధిలో ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం వల్ల ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయినా,లక్షల కోట్లు అప్పులకు వేల కోట్ల రూపాయల వడ్డి కడుతున్నా, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, అలాగే ఎన్నో సంవత్సరాలుగా పదోన్నతులు లేక ఉపాధ్యాయుల నిరీక్షణకు స్వస్తి చెప్పి, మీ బాధను అర్థం చేసుకుని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పదోన్నతి కల్పించిన ఏకైక ప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వమని ఆయన చెప్పారు. మీకు పదోన్నతులు కల్పించడం జరిగింది. అలాగే మీ బాధ్యత కూడా పెరిగిందని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నైపుణ్యం కలిగిన క్రీడాకారులకు ఉత్తమ శిక్షణ ఇచ్చి ఒలింపిక్స్‌కు పంపించేందుకు కృషి చేయాలని, రానున్న రోజుల్లో సీఎం కప్‌తో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికితీసి సత్తా చాటాలని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందుకే బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులకు మీరు క్రీడలో నైపుణ్యాలు పెంచటమే కాదు వారికి సమాజంపైన తల్లిదండ్రులపైన గురువుల పైన గౌరవాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.అనంతరం ఎమ్మెల్యే పదోన్నతులు పొందిన వ్యాయామ విద్యా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, డీఈఓ రవిందర్, కృష్ణమోహన్, రాఘవరెడ్డి, జగన్‌మోహన్‌గౌడ్, వేణుగోపాల్, లక్ష్మణ్ యాదవ్, వడ్డెన్న, రమేష్‌బాబు, సుధాకర్‌రెడ్డి, పీర్ మహ్మద్ సాదిక్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

సంప్రదాయ బద్ధంగా తీజ్ వేడుకలు

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త: బంజార, లంబాడీ సాంస్కృతి సంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ. తీజ్ అనగా గోదుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను పెళ్లి కాని అమ్మాయిలు శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో 9 రోజులు అత్యంత వైభవంగా నిర్వహించుకుంటారు. కుల దేవతకు 9 రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, యువతులు సాంప్రదాయం నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. కల్వకుర్తి పట్టణంలోని హరిహర టౌన్‌షిప్‌లో తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గిరిజన సోదరులు ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులను గిరిజన వేషాధారణ సంప్రదాయ బద్ధంగా సన్మానించి తలపాగా ధరింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. తీజ్ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశామన్నారు. చిన్నారులు, మహిళలతో కలిసి తీజ్ బుట్టలు ఎత్తుకొని ఎమ్మెల్యే సంబురాల్లో పాలు పంచుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే ఊయ్యాల ఊగి కొద్దిసేపు గిరిజనులతో కాలక్షేపం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు శివరాం, యశోదభాయి, నాయకులు హన్మనాయక్, కేవీఎన్‌రెడ్డి, రమేష్‌నాయక్, విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి,పుస్తకాల రాహుల్, సంతుయాదవ్, ఆశాదీప్ తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తీజ్ బుట్టలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న వైద్యురాలు యశోధబాయి

హే కృష్ణ ముకుందా మురారి

నేడే శ్రీకృష్ణ జన్మాష్టమి

బిజినేపల్లి, ఆగష్టు25 ప్రభాతవార్త: హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది శ్రావణమాసంలో కృష్ణపక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున ప్రపంచ వ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారు. శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడతారు. ఊయల కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహాన్ని పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు పాడతారు. పురవీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు. అందుకే ఈ పండగని ఉట్ల పండగ లేదా ఉట్ల తిరునాళ్ల అని పిలుస్తారు. భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మ పురాణం చెబుతోంది. కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం, దుష్టశిక్షణ, శిష్టరక్షణ అన్న గీతోపదేశంలో మానవాళికి దిశనిర్దేశం చేశారు కృష్ణుడు. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు. -మిగతా4లో..

బోనమెత్తిన పల్లెలు

- భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- రంగారెడ్డిగూడ పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న జడ్పర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

రంగారెడ్డి గూడలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

జడ్చర్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త: జడ్చర్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భక్తులు ఉదయాన్నే స్నానమాచరించి అమ్మవారికి బోనం తయారు చేసి భక్తి శ్రద్ధలతో సమర్పించారు. బంధువులను పిలుచుకొని బోనాలు ఘనంగా నిర్వహించడంతో గ్రామాలు పండుగ వాతావారణంలో కళకళలాడుతున్నాయి. రాజాపూర్ మండం రంగారెడ్డిగూడలోని పోచమ్మ బోనాల ఉత్సవాల్లో స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అదేవిధంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలోని బంగారు మైసమ్మ -మిగతా4లో..

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

సిఎం సహాయ నిధి ఎల్ఓసి లెటర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే

గద్వాల ప్రతినిధి, ఆగష్టు 25, ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో గద్వాల నియోజకవర్గం కె.టిదొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన వి. రాజు తండ్రి మాచన్న కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్షల 50వేలు రూపాయలు ఎల్ఓసి లెటర్‌ను ఎమ్మెల్యే బండ్లకృష్ణ మోహన్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజే యడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడ్, నాయకులు గోపాల్, విశ్వనాథ్‌రెడ్డి, ఆంజనేయులు,గోపాల్‌రెడ్డి,హరినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

ఆర్థిక సహాయం అందిస్తున్న మీసాల మోహన్

వీవనగండ్ల ఆగష్టు25 ప్రభాతవార్త: మండలంలోని సంగేనేనిపల్లి గ్రామ ములో గతవారం అనారోగ్యంతో మరణించిన మీసాల సరోజమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి సరోజమ్మాభర్త రాములుకు 5000 వేల రూపాయల ఇంద్ర కంటి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం ఆదివారంనాడు అందించడం జరి గింది అని కాంగ్రెస్ సీనియర్ నాయ కులు రాష్ట్ర వికలాంగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాలమోహన్ తెలిపారు.ఆయన ఈ సంద ర్భంగా మాట్లాడుతూ మీసాల సరోజమ్మ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఆర్థిక సహాయం అందించినందుకు సరో జమ్మ కుటుంబ సభ్యులు ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్‌ఇంద్రకంటి వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఇంద్రకంటి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల కురుమయ్య, వడ్డే, నాగరాజు, మీసాల రమేష్, జనకిరాములు, నాగరాజు తదితరులు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : చైర్మన్ యుగేంధర్‌రెడ్డి

నూతన చైర్మన్‌గా ఎన్నికైన యుగేంధర్ రెడ్డి

ఆత్మకూర్ ఆగష్టు 25 ప్రభాతవార్త: ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో గల శ్రీపాండు రంగస్వామి దేవాలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినయుగేంధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రోజుగ్రామంలోని పాండు రంగ స్వామి దేవాలయం నూతన కమిటీని గ్రామ పెద్దలు ప్రముఖులు తదితరుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు విచ్చింపజేసి ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని ఆయన అన్నారు. ఆలయ కమిటీ ఉపాధ్యక్షులుగా వినయ్ కుమార్ రెడ్డి, ఆనంద్ గౌడ్, కోశాధికారిగా బాల్‌రెడ్డి, కార్యవర్గం సభ్యులుగా వెంకటరామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గజేంద్ర, భీమన్న, భగవంతు రెడ్డి, బాల్‌రెడ్డి తదితరులను ఎన్నుకున్నట్లుగా తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సహాయం అందిస్తున్న గ్రామస్తులు

పెబ్బేర్ ఆగష్టు 25 ప్రభాతవార్త: పెబ్బేరు మండలం సాగాపురం గ్రామంలో పెంచికలపాడు కృష్ణయ్య చనిపోవడం బాధాకరం వాళ్ళ పిల్లల ఆర్థిక పరిస్థితి బాగాలే దని మిత్రుల ద్వారా తెలుసుకొని గ్రామ పెద్దలు యువకులు వారికి తోచినంత సహాయం చేయడం జరిగింది. అమౌంట్ గ్రామ పెద్దల సమక్షంలో 25,400/ రూపాయలు వారి పిల్లలకు ఆదివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో, కోట్ల రాజు, గువ్వల కథలు, మందడి బాలయ్య, ఫోటోగ్రాఫర్ కృష్ణ, వాడ రవి, రామకృష్ణ యాదవ్, సంద చెన్నయ్య, సందరాజు, జలాని, సంద వీరేష్, సంద సహదేవుడు, గుర్రం సహదేవుడు, నరుకుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ముందుండి సహకరించిన సంద ఈశ్వర్, సంద చెన్నకేశవులు, సండూర్ శ్రీనివాస్, గుర్రం ఆంజనేయులు, మందడి వీరేష్ వీరికి ప్రత్యేక ధన్యవాదాలు. విషయం తెలిసిన వెంటనే స్పందించినందుకు గ్రామ పెద్దలు యువకులకు వారి కుటుంబ తరుపున ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఘన సన్మానం

పెబ్బేర్ ఆగష్టు 25 ప్రభాతవార్త : పెబ్బేరు మండలం సుగురు గ్రామా నికి చెందిన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ సభ్యులు తొగట వీర క్షత్రియ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే మే ఘారెడిని నన్మానించడం జరి గింది. చౌడేశ్వరి దేవిగుడి దగ్గరికి పోవడానికి రోడ్డు చాలా ఇబ్బందిగా ఉన్నందున ఎమ్మెల్యేను అడగడంతో తక్షణమే పది లక్షల రూపాయలు గుడికి వేయడానికి మంజూరు ఆదేశించడం జరిగింది. వేంటనే స్పందించిన ఎమ్మెల్యే కు తోగట వీరక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహనాయుడు, సీతార వెంకటేశ్వర్లు, రాముడు, బుచ్చిబాబు, ఈశ్వరయ్య, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

11వ వార్డులో ఉన్న సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న మిషేక్

కొత్తకోట ఆగష్టు 25 ప్రభాతవార్త: 11వ వార్డులో ఉన్న వివిధ సమస్యలు అలాగే నీటి ఎద్దటి పై మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు జె.ఏమ్ మీషేక్, ఎన్ సుజ్ఞానం, జెసిరత్నం కలిసి దేవరకద్ర ఎమ్మె ల్యే మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం అందజే శారు. కొత్తకోట మున్సిపాలిటీ పదకొండవ వార్డు ఏరియాలో నీటి ఎద్దడి సమస్య గత కొంతకాలం నుంచి ఉండడం జరిగిందని ఎమ్మెల్యేకు వివరిం చారు. గత పాలకులు నిర్లక్ష్యం చేయడం వలన 11వవార్డులు పూర్తిగా నీటిఎద్దడిసమస్య ఏర్పడింద ని సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి 11వ వార్డులో బోరు మోటర్ వేయించుటకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని చెప్పారు. అడిగిన వెంటనే స్పందించి బోరు మోటార్ వేస్తానని చెప్పిన ఎమ్మెల్యేకు11వ వార్డు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జే.ఏమ్‌మిషేక్, ఎన్‌సుజ్ఞానం, జెసిరత్నం, కాలనీ ప్రజలు ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

అమరచింత ఆగష్టు 25 ప్రభాతవార్త: కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి సి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న హైదరాబాదులో జరిగే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను కేజీబీవీ పాఠశాల ఆవరణలో ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీ లో పనిచేస్తున్న వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆయన అన్నారు. అలాగే కేజీబీవీ లో పనిచేస్తున్న వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని రిటైర్మెంట్ వయసు 65 సంవత్సరాలు పెంచాలని ఉద్యోగ విరమణ పొందిన వర్కర్లకు ప్రభుత్వపరంగా ఐదు లక్షల ఆర్థిక సహాయం చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీలో పని చేస్తున్న వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30 న హైదరాబాదు ఎస్పీడి కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ భారీగా పాల్గొనాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో శోభ, అనురాధ, పద్మ , స్వర్ణ, రోజా రాజేశ్వరి, గౌతమి, బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అమరచింత కేజీబీవీ పాఠశాలలో ధర్నా కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

రంగనాయకస్వామి పెద్దగుట్ట అభివృద్ధికి సహకరించండి

ఎంపి డికె అరుణకు వినతి పత్రం అందజేసిన జడ్చర్ల నియోజకవర్గం బిజెపి నాయకులు

ఎంపికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

జడ్చర్ల,ఆగష్టు 25 ప్రభాతవార్త: జడ్చర్ల నియోజకవర్గంలో స్వయంభూగా వెలసిన పెద్దగుట్టలోని శ్రీశ్రీ రంగనాయకస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని ఎంపి డికె అరుణమ్మను కోరారు. కెమెరాకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జడ్చర్ల నియోజకవర్గం నాయకులు ఎంపికి వినతిపత్రం అందజేశారు. పాలమూరు ఎంపిగా కీలకపాత్ర పోషించాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆయన కేంద్ర నిధుల ద్వారా అయినా పాలమూరు జిల్లాకే ఒక పుణ్యక్షేత్రంగా పెద్దగుట్ట శ్రీరంగనాయకస్వామి దేవాలయం నిలిచే విధంగా అభివృద్ధి చేయాలని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొంగళి శ్రీకాంత్, భారతీయ జన తా పార్టీ జడ్చర్ల టౌన్ నాయకులైన సామల నర్సింగ్, బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల కృష్ణ, టౌన్ ప్రధాన కార్యదర్శి వెంక టేష్, జడ్చర్ల రూరల్ మండల అధ్యక్షుడు రమేష్, మండల నాయకులు మల్లేష్, టౌన్ బిజెపైఎం అధ్యక్షులు నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడునవీన్‌రెడ్డి, గొల్లపల్లి శ్రీనివాసులు ఎంపి దృష్టికి తీసుకువెళ్లారు. తాను త్వరలో ఆలయాన్ని సందర్శిస్తానని ఎంపి నాయకులకు తెలియజేశారు.

శేషవాహనంపై ఊరేగిన శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామివారు

మన్యంకొండలో శేషవాహనసేవ నిర్వహిస్తున్న పురోహితులు

దేవరకద్ర,ఆగస్టు 25 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి శేషవాహనసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు శేషవాహనంపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అయితే శ్రావణ విశేషమాసం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమే తంగా స్వామివారి శేషవాహనసేవను ధక్షిణకట్ట వరకు నిర్వహిం చారు. అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.పురోహితుల వేదమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చన లు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు: మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు శేషవాహనంపై శ్రీదేవి భూదేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శన మిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకుఅధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్య క్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళ హరి రామకృష్ణ,ఈఒ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మాయ్య,పాలకమండలిసభ్యులు,పర్యవేక్షకుడునిత్యా నం దచారి,సిబ్బందిసుదర్శన్,నారాయణరెడ్డి,శ్రీకాంత్ పాల్గొన్నారు.

రూపుదిద్దుకుంటున్న గణనాథులు

- వివిధ రూపాల్లో గణనాథుల ప్రతిమలు

గణనాథుడిని రంగులు దిద్దుతున్న దృశ్యం

విక్రయానికి సిద్ధంగా ఉన్న గణనాథులు

వెల్దండ, ఆగస్టు 25 ప్రభాతవార్త: వినాయక చవితి పర్వదినాన ప్రతిష్టించే గణనాథులు రూపుదిద్దుకుంటున్నాయి. ఇది వరకు పట్టణాల్లోనే తయారయ్యే కేంద్రాలు నేడు మండలాల్లో కూడా చేరుకుంటున్నాయి. మండల కేంద్రంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై రాజస్థాన్ రాష్ట్రం పాలి జిల్లా సుమీర్‌పూర్ మండలం కిందార గ్రామానికి చెందిన వారు గత 4 నెలల క్రితం తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసిన గణనాథులను తయారు చేస్తున్నారు. నిర్వాహకులు సీతారం మాట్లాడుతూ తయారీ నిర్మాణానికి వాడే ముడి సరుకుల ధరలు పెరిగాయని, వాటితో పాటు నిర్మాణం తయారు చేసే వారిని రాజస్థాన్ నుంచి తీసుకొచ్చామని, ఖర్చు లు విపరీతంగా పెరిగాయన్నారు.వినాయకులను వివిధ రూపాల్లో తయారు చేస్తున్నాం. వినాయక చవితిఉత్సవం వరకు విగ్రహాల ని అమ్ముడపోతాయన్నారు. మండల కేంద్రంలోనే వినాయ కులను అందుబాటులోకి తీసుకొ చ్చామని, ఇది వరకు హైదరా బాద్‌తో పాటు ఇతర ప్రాంతాల నుంచి గణనాథులను తీసుకొచ్చేం దుకు అనేక ఇబ్బందులు పడే వారని, ప్రస్తుతం మనం ఉండే ప్రాంతానికే గణనాథులు రావడంతో ప్రతిష్ట రోజే తీసుకెళ్లి ప్రతిష్టించి ప్రతిష్ట పూజలు చేసుకో వడానికి వీలుంటుందన్నారు.

ప్రాజెక్టు కాలువలు ఉన్నా.. ఫలితం సున్నా : సిపిఐ

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం

అమరచింత ఆగష్టు 25 ప్రభాతవార్త: కొంకలపల్లి, పామిరెడ్డిపల్లి గ్రామాలకు సంగం బండ, భూత్పూర్ కాలువలు ఉన్నా, పొలాలకు నీళ్లు రాక భూములు బీళ్లుగా మారాయని సిపిఐ అమ రచింత మండల కార్యదర్శి అబ్రహం విమర్శించారు. ఆదివారం కొంకలోని పల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి హయంలో ఈ గ్రామాల వరకు కాలువలు తవ్వారన్నారు. కానీ ఇప్పటివరకు నీళ్లు రాలేదని, రైతులు సాగునీళ్లు లేక కష్టాలు పడుతున్నారన్నారు. కొంకలోనిపల్లి శివారులో రైతులకు 2800 ఎకరాలు, పామిరెడ్డి పల్లెకు 1500 ఎకరాల భూములు ఉన్నాయన్నారు. కాల్వల నీరు వస్తే పుష్కలంగా పంటలు, రైతులు, కూలీలకు చేతినిండా పని దొరుకుతుందన్నారు. కాలువల ద్వారా నీళ్లు ఇవ్వాలని గత ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి దృష్టికి తెచ్చినా పట్టించు కోలేద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడైనా ప్రజాప్రతినిధులు స్పందించి కాలువలను బాగుచేసి నీళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ గ్రామాల్లో తాగునీరు, డ్రైన్లు, రోడ్ల సమస్య కూడా ఉందన్నారు.మంచినీటి పైసుల లీకేజీలుఉన్నాయని, వర్షాకాలంలో నీరు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్క రించాలని లేని పక్షంలో నీళ్లు ఇచ్చేదాకా సిపిఐ ఆధ్వర్యంలో పోరా టాలు చేస్తా మని హెచ్చరించారు. కొంకలోనిపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మల్లేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ నాయకులు వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

27న పేట చౌక్ బజార్‌లో మిత్రమండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నారాయణపేట టౌన్,ఆగష్టు 25 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం చౌక్‌బజార్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఈనెల 27న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు మిత్రమండలి అధ్యక్షులు హరినారాయణ భట్టడ్, సభ్యులు టౌన్ బిల్డర్ వెంకట్ రాములు, రాజేష్‌ఘట్, ప్రకాష్‌భట్టడ్, ఆనంద్ పసారి, లక్ష్మణ్ చారిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకల్లో భాగంగా మంగళవారం ఉదయం 9 గం.లకు మెయిన్ చౌక్‌లో శ్రీకృష్ణుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు సాయంత్రం 5 గం.లకు ఉట్టికొట్టే కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. వేడుకలకు హిందూ బంధువులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కేజీబీవీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

ఆత్మకూర్ ఆగష్టు 25 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా కేజీవీబీ పాఠశాలల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగస్తులను తక్షణ మే పర్మినెంట్ చేయాలిని అచలభారత కార్మిక సంఘాల సమా ఖ్య జిల్లా కోశాధికారి సి రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం రోజు ఉమ్మడి ఆత్మకూరు మండలం అమర చింత పట్టణాలలోని కేజీబీవీ పాఠశాలలో పర్యటించి నాన్ టీచింగ్ ఉద్యోగస్తులను కలిసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేజీబీవీ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అంతే కాకుండా కేజీబీవీ ఉద్యోగస్తుల రిటైర్మెంట్ వయసు 65 సంవత్సరాలకు పెంచాలని రిటైర్మెంట్ అయిన వెంటనే తక్షణ సాయంగా ఐదు లక్షల రూపాయలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అందులో భాగంగానే కేజీబీవీ నాన్ టీచింగ్ ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించాలంటూ ఈ నెల 30వ తేదీన హైదరాబాదులో జరగనున్న మహా ధర్నాకు తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగలో తొక్కే విధంగా వ్యవహరిస్తున్నారని అలాకాకుండా ఇచ్చిన హామీలను నెరవెర్చాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి నాన్ టీచింగ్ ఉద్యోగస్తుల శోభా ,అనురాధ, రోజా, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో ఉన్న పోచమ్మ అమ్మవారికి ఆదివారం భక్తులు బోనాలను సమర్పించారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణ మాసం చివర్లో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం అనవాయి తీగా వస్తుందన్నారు. అందులో భాగంగా మహిళలు సంప్రదా య బద్దంగా బోనాలను తయారు చేసి అమ్మవారికి నైవేధ్యా లను సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారని ఆయన తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పలువురు నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో నాయకులుదారమోని గణేష్,వట్టెపుకిశోర్, రామకృష్ణ, శేఖర్‌గౌడ్, నాగరాజు, గణేష్, పాండు, గుండ్యనాయక్, రమేష్‌నాయక్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

కృష్ణాష్టమి వేడుకలకు సిద్ధమైన వైష్ణవాలయాలు

-నేడు కృష్ణాష్టమి

భూత్పూర్,ఆగష్టు 25,ప్రభాతవార్త: దుష్టశిక్షణ,,శిష్టరక్షణ కోసం భగవంతుడైన శ్రీమహావిష్ణువు పలు అవతాలెత్తాడు. యుగా లెన్నో ఉన్నా చెప్పుకోతగ్గ అవతారాలు ముఖ్యంగా నాలుగు. కృతయుగం,త్రేతాయుగం,ద్వాపరయుగం,కలియుగం. కృత యుగంలో నరసింహావతారం,త్రేతాయుగంలో శ్రీరామావతారం, ద్వాపరయుగంలో శ్రీకృష్ణావతారం,కలియుగంలో శ్రీవెంకటేశ్వ రావతారం..ద్వాపరయుగంలో కంసుని సంహరించేందుకు భగవ ంతుడు శ్రీకృష్ణుడిగా దేవకి-వసుదేవులకు ఎనిమిదో సంతానంగా చెరసాలలో జన్మిస్తాడు. అంత వరకు కంటికి రెప్పలాగా తన చెళ్లెలైన దేవకిని ఎంతో ప్రేమతో చూసుకున్న కంసుడు తన చెల్లెలి సంతానం వల్ల నీకు చావు ఉంటుందని అన్న ఆకాశవాణి పలుకులకు కంసుడు తన చెల్లెలు,బావ వసుదేవుడిని చెరసాలలో బంధిస్తాడు. ఈ క్రమంలో తన చెల్లెలికి పుట్టిన ఏడుగురిని తన కత్తిక బలిచేస్తా డు.చివరకు ఎనిమిదో సంతానంతోనే నీకు చావు ఉంటుందని తెలిసిన కంసుడు తన చెల్లెలి ఎనిమిదో సంతా నాన్ని ఎలాగైన హతమార్చాలని చెరసాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తాడు.ఈ ఎనిమిదో సంతానమే శ్రీకృష్ణబ గవానుడు.ద్వాపరయుగం భాద్రపద మాసం అష్టమి రోజున అర్థరాత్రి దేవకి భగవానుడైన కృష్ణపరమాత్మకు జన్మనివ్వగా ఈ ఎనిమిదో సంతానమైన కృష్ణుని ఎలాగైనా దక్కించుకోవాలని వసుదేవుడు బాలకృష్ణుని బుట్టలో ఉంచి ఆ బుట్టను తలపై పెట్టుకుని యమునా నదిని దాటుకుంటూ సురక్షితంగా రేపల్లెకి చేరుకుని యశోదా-నందుని ఇంట చేరుస్తాడు. రేపల్లెలో చిన్ని కృష్ణునిలీలలు వీక్షించించి భాగ్యానికి సోచుకున్న యశోదా నందులు ధన్యులు.రేపల్లెలో గోపికలతో కృష్ణుడు చేసిన వింతలు ,వినోదాలు,వెన్నదొంగతనాలు రేపల్లెలో నందపరివారం,రేపల్లె జనాలు గోకులంమురిసేలా ఉండేవట.ప్రతీ ఏటా భాద్రపద మాసం అష్టమి రోజున శ్రీకృష్ణుని జన్మదినాన్ని గోకులాష్టమి గాను,జన్మాష్టమిగాను,కృష్ణాష్టమిగాను ప్రజలు ఎంతో ఘనంగా నిర్వహిస్తారు.ఈ సందర్భంగా ప్రతీ గ్రామం,ప్రతీ వాడ,ప్రతీ దేవాలయ ప్రాంగణంలో ఉట్లు కొడుతూ సంబురాలు నిర్వహి స్తారు.వైష్ణవాలయాలనురంగురంగుల విద్యుత్ కాంతులతో అలం కరింపజేసి,ప్రతీ వాడ సంబురాలు నిర్వహిస్తారు. పాఠశాలలు, గ్రామాలలోచిన్నారులతో వీధి,వాడ,పుర చావుడిలలో గోపికలు, చిన్నికృష్ణుల వేషధారణలు వేసి సంబర పడుతూ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తారు.శుభాలకు ప్రతీకగా మంగళ మామిడితో రణాలతో ఇళ్లు,దేవాలయాలను అందంగా అలంకరించి జన్మాష్టమి,కృష్ణాష్టమి,గోకులాష్టమి వేడుకలు నిర్వహిస్తారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

కొత్తకోట ఆగష్టు25 ప్రభాతవార్త: కొత్తకోట పట్టణంలోని స్ఫూర్తి టాలెంట్ స్కూల్, భారతి విద్యా మందిర్ హై స్కూల్ లో ఆది వారం శ్రీ కృష్ణాష్టమి సందర్భాన్ని పురస్కరించుకొని శ్ఫవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ముచ్చటతో కోలాటాలు వంటి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. పలు సంస్కృతికా కార్యక్రమాల ద్వారా పలువురిని ఆకట్టుకున్నారు. పాఠశాలలో పండగ వాతా వరణం నెలకొంది. విద్యార్థులు వివిధ వేశాధారణలో పలువురిని ఆనందింపజేశారు. ప్రత్యేకంగా శ్రీ కృష్ణుని వేశాధారణలో అందరిని ఆకట్టుకున్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ జన్మదిన వేడుకలు

వెల్దండ, ఆగస్టు 25 ప్రభాతవార్త: మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ జన్మదిన వేడుకలను కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో జైపాల్‌యాదవ్ కేక్ కట్ చేశారు. మాజీ ఎమ్మెల్యేలకు పలువురు బీఆర్ఎస్‌నాయకులు,కార్యకర్తలు శాలువాలతో సన్మానించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వా సుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభా

ఆవుదూడ ఆకలి తీర్చిన శునకం

ఆవుదూడకు పాలిస్తున్న శునకం

నారాయణపేటటౌన్,ఆగష్టు 25 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా కేంద్రం సమీపం పగిడిమారి రోడ్డు సమీపంలోని డైరీ ఫార్మ్‌లో ఆదివారం ఓ వింత. డైరీ ఫార్మ్ నిర్వాహకులు ఓ ఆవు దూడను మేతవేసి గాటికి కట్టేశారు. ఆకలితో అలమటిస్తూ ఉంది. డైరీ ఫార్మ్‌లో ఉన్న శునకం మేతవేసే గాలిపైకి ఎక్కింది. దీంతో ఆ లేగ దూడ శునకం పాలు తాగసాగింది. జాతి ఏదైనా ఆకలి మిన్నయని ఈ వింత చూసే వారికి ఆశ్చర్యాన్ని కలుగజేసింది.

కల్వకుర్తి బస్టాండ్‌లో గుండెపోటుతో వ్యక్తి మృతి

మృతి చెందిన పట్టాభి

కల్వకుర్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆదివారం మధ్యాహ్నం వంగూరు మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన పట్టాభి అకస్మాత్తుగా కుప్పకూలి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, కుటుంబ సభ్యులు వివరాల మేరకు... వంగూరు మండలం చౌదర్‌పల్లి గ్రామం నుంచి కల్వకుర్తికి తన వ్యక్తిగత పనుల నిమిత్తం పట్టాభి ఆర్టీసీ బస్సులో వచ్చి బస్టాండ్‌లో బస్సు దిగగానే కుప్పకూలి అకస్మాత్తుగా క్రింద పడిపోయాడు. స్థానికులు గమనించి పరీక్షించి చూసే సరికి మృతి చెందాడని నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యులు రోధనలు మిన్నంటాయి.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

◆ పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్

అమరచింతలో హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతున్న పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్

అమరచింత ఆగష్టు 25 ప్రభాతవార్త: అమరచింత మండల కేంద్రంలోని బాలుర హాస్టల్లో నెలకొన్న సమస్యలనుపరిష్కరించాలని పిడిఎస్‌యు వనపర్తి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పిడిఎస్‌యు బృందం ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, హాస్టల్ భవనముచుట్టు కాంపౌండ్ వాల్ లేక పోవడం వల్ల హాస్టల్లోకి పశువులు మేకలు వస్తుండడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. వెంటనే అధికారులు హాస్టల్ భవనం చుట్టుముట్టు కాంపౌండ్ వాల్ నిర్మించాలని ఆయన అధికారులను కోరారు. అలాగే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని చెబుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని అలాగే పెండింగ్లో ఉన్న సభ్యుల బిల్లులు వెంటనే ఇవ్వాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జనార్దన్, రాకేష్, శివ, అనిల్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ చట్టాన్ని తుంగలో తొక్కిన అధికారులు

● రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గణపతి రెడ్డి

● నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన మిల్లర్లు

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు గణపతిరెడ్డి

కొత్తకోట ఆగష్టు 25 ప్రభాతవార్త: ఆర్ ఆర్ చట్ట ప్రకారం సెప్టెంబర్ 30 వరకు గడువు ఉన్న రెవెన్యూ అధికారులు చట్టాన్ని తుంగలో తొక్కరని రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గణపతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం కొత్తకోట మండల విలియం కొండా గ్రామ సమీపంలోని పంక్షన్ హాల్లో రాష్ట్ర జిల్లా అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్యతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన గడువు పూర్తి కాకుండా అధికారులు అత్యుత్సహం ప్రదర్శిస్తున్నారని మండి పడ్డారు. అధికారుల తొందరపాటుతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని చెప్పారు. పట్టణంలో, గ్రామంలో విలువలతో జీవిస్తున్న మిల్లర్ల యజమానుల ఆస్తులు జప్తు చేయడంతో వారి మనో భావాలతో పాటు పేరు ప్రఖ్యతలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్లు కొల్లకోట్టినప్పుడు ఏ అధికారి అయిన ఇలాంటి చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు అప్పు గించి చేతుల దులుపేసుకుంటారని ఆ తర్వాత రైస్ మిల్లర్లు అనేక సమస్యలు ఎదుర్కొని పరిష్క రించే దిశగా ప్రయత్నాలు చేస్తారని చెప్పారు. పత్తిమార్కెట్‌కు వచ్చినప్పుడు కాటన్ మిల్ కు బకాయిలు చెల్లించినట్టుగా రైస్ మిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం ఏంటని నిలదీశారు. రైతుల నుండి తీసుకున్న ధాన్యాన్ని రైస్ మిల్లర్లు ఎన్నో ప్రయాసలకు ఓర్చి ప్రభుత్వాన్ని బియ్యాన్ని అందిస్తుందని అన్నారు. కష్ట నష్టాలకు భరించి ప్రభుత్వానిని మిల్లర్లు అండగా నిలుస్తున్నారని చెప్పారు. మిల్లర్ల పక్షాన ప్రభుత్వం ఉండాలని కోరారు. రైతుకు బాసటగా వ్యవసాయానికి అండగా నిలిచిన మిల్లర్లకు రైతులు కూలీలు అండగా నిలవాలని కోరారు. రైస్ మిల్లర్లకు జరిగిన అన్యాయం పై నల్లభ్యడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిపి మండల్ 106వ జయంతి

బిపి మండల్ 106వ జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

బాలానగర్, ఆగష్టు 25 ప్రభాతవార్త: బహుజనులకు రిజర్వేషన్ల కోసం నిరంతరం పోరాటం చేసిన సామాజిక న్యాయ సూత్రధారి బిపి మండల్ 106 జయంతి కార్యక్రమాలను బాలానగర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బాలానగర్ మండల బహుజన నాయకులు మాట్లాడుతూ బిపి మండల్ బీహార్ రాష్ట్ర రెండవ బిసి ముఖ్యమంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా, జిల్లా మేజిస్ట్రేట్‌గా, జాతీయ బిసి కమిషన్ ఛైర్మన్‌గా సేవలందించారన్నారు. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబిసిలకు మేలు చేసిన మహనీయుడు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అని కేంద్రంలో విద్య, ఉద్యోగాల్లో బిసిలకు 27% రిజర్వేషన్లు కల్పించాలని ఛైర్మన్‌గా ఉన్న మండల్ కమిషన్ ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. ఇది జాతీయ 2 బిసి కమిషన్ మండల్ దేశవ్యాప్తంగా పర్యటించి 1980 డిసెంబర్ 31న 40 సూచనలు చేస్తూ నివేదిక సమర్పించారన్నారు. చట్ట సభల్లో బిసి రిజర్వేషన్లు సాధించడమే మండల్‌కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆరేళ్ల యాదయ్య, కుర్వ శ్రీనివాస్, శివకుమార్, ఆర్.సతీష్, రాఘవ, బాలరాజు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

● బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్

విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న కృష్ణ యాదవ్

జడ్చర్ల,ఆగష్టు 25 ప్రభాతవార్త: బాదేపల్లి పట్టణంలో పెద్దగుట్ట దగ్గర నిర్వహిస్తున్న నవాబ్‌పేట మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఒకే హాల్లో హాస్టల్ గది, డైనింగ్ హాల్, రెండు తరగతి గదులు నిర్వహిస్తుండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కిటికీలకు రెక్కలు బిగించకపోవడంతో పాటు, ఫ్యాన్లు కూడా పని చేయకపోవడం వల్ల విద్యార్థులు దోమకాటుకు గురవుతున్నామని, సరిగా నిద్రపట్టడం లేదని బాధపడుతున్నారని తెలిపారు. మరుగుదొడ్లు నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని, వర్షం వస్తే బిల్డింగ్ మొత్తం కురుస్తుందని పేర్కొన్నారు. నీటి సంపులను శుభ్రం చేయడం లేదని, ఉడికి ఉడకని అన్నంతో భోజనం అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిసి సేన మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సింలు, ఎమ్మార్పీఎస్ నాయకులు భీంరాజ్, శివశంకర్, కావలి రాములు, వెంకటేష్, మల్లెబోయిన్‌పల్లి గోపాల్, శివరాములు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించాలి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

క్రీడాకారులనుద్ధేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ, ఆగస్టు 25 ప్రభాతవార్త: చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని, విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడా రంగంలో రాణించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో ఆదివారం తెలంగాణ స్టేట్ రింగ్ ఫైట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రింగ్ ఫైట్ గేమ్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రింగ్ ఫైట్ కార్యక్రమానికి మేడ్చేల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్, నల్గొండ, నాగర్ కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనడంతో వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని రింగ్ ఫైట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాక్సింగ్ క్రీడలు నేర్చుకుంటే ఆత్మరక్షణకు ఎంతో అవసర పడుతాయని, మనతో పాటు ఇతరులను రక్షించడానికి దోహద పడుతాయన్నారు. ప్రతి ఒక్కరు యోగాను అలవర్చుకోవాలని, యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతతో పాటు మెదశక్తిని పెంపొందించడానికి దోహద పడుతుందన్నారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ స్కూల్ ఫెడరేషన్ సెక్రటరీ రాంరెడ్డి, స్టేట్ సెక్రటరీ చంద్రశేఖర్, ఎపీ సెక్రటరీ అబ్దుల్, సభ్యులు రవికుమార్,ప్రభాకర్, రవీందర్,పార్టీ నాయకులు సంజీవ్ కుమార్‌యాదవ్, మట్ట వెంకటయ్యగౌడ్, అలీ, కృష్ణ ముదిరాజ్, రషీద్, పురుషోత్తమచారి, శ్రీను ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

రింగ్ ఫైట్ లో ఫైట్ చేస్తున్న క్రీడాకారులు

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

◆ పిఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి

మాట్లాడుతున్న పిఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి

నారాయణపేట టౌన్,ఆగష్టు25 ప్రభాతవార్త: మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని పిఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో భగత్‌సింగ్ భవన్‌లో (పిఓడబ్ల్యు) జిల్లా కమిటీ సమావేశం శారద అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా (పిఓడబ్ల్యు) రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ కలకత్తాలోని ఆర్జీకార్ ప్రభుత్వ వైద్య కళాశాలలో విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్యా చేసిన దుండగున్ని కఠినంగా శిక్షించాలన్నారు.అమ్మాయిపై అత్యాచారం జరిగిన హత్య చేసిన కళాశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంతో వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. సెమినార్ హాల్‌లో జూనియర్ వైద్యురాలిపై అత్యంత పాశవికంగా దాడి చేస్తుంటే ఆసుపత్రిలో ఉన్న వారికి తెలియకపోవడం యాజమాన్యం ఆలస్యంగా స్పందించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితి ఉందన్నారు. వైద్యురాలి మృతదేహం రోడ్డు పక్కన ఏమి దొరకలేదని, ఆసుపత్రి సూపరింటెండెంట్ లేదా వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎందుకు స్పందించలేదన్నారు. ఎందుకు నిర్లక్ష్యం వహించారనే విషయం అనేక అనుమానాలకు దారి తీస్తున్న పరిస్థితి. ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా వైద్యులు నిరసన తెలుపుతున్న పరిస్థితి ఉన్నప్పటికిని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కూడా సకాలంలో స్పందించకుండా లేటుగా స్పందించడం అంటే దేనికి నిదర్శనమన్నారు. ఈ దేశంలో ఆడపిల్లల పట్ల వీళ్లకున్న చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. రోజుకు ఒకపక్క దేశంలో ఆడపిల్లలపై చిన్నపిల్లల నుంచి పండు ముసలోల దాకా అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. హత్యలు జరుగుతున్నా ప్రభుత్వాలు, అధికారులు ఎందుకు స్పందించడం లేదన్నారు. ఆడపిల్లల రక్షణకై అతి కఠినమైన చట్టాలను ఎందుకు తీసుకురారని అన్నారు. ఆ అమ్మాయి కుటుంబానికి న్యాయం చేయాలని రూ. 10 కోట్ల ఆర్థిక సాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశ వ్యాప్తంగా ప్రగతిశీల మహిళాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి సౌజన్య, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి, జిల్లా నాయకులు సునిత, చంద్రకళ, మంజుల, అనిత, ఎ.లక్ష్మి, రాధిక తదితరులు ఉన్నారు.

గంజాయి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత పోరాడాలి

◆ డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి, ఆనగంటి వెంకటేష్

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్

అమరచింత ఆగష్టు 25 ప్రభాతవార్త: దేశ భవిష్యత్తు అభివృద్ధి యువతపై ఆధారపడి ఉందని యువత గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి, ఆనగంటి వెంకటేష్ యువతకు పిలుపు నిచ్చారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని జిఎస్ భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో విచ్చలవిడిగా పాఠశాలల నుంచి యూనివర్సిటీ విద్యార్థులకు డ్రగ్స్ గంజాయి సప్లై చేస్తున్నారని విద్యార్థులు డ్రగ్స్ గంజాయికి బానిసలై చదువులకు దూరం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ శివారులో రసాయనాల తయారీ ముసుగులో మాదకద్రవ్యాలు వ్యాపారస్తులు గుట్టు చప్పుడు కాకుండా వ్యాపారం చేస్తున్నారని ఆయన అన్నారు. అలాగే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పోర్టులను ఎయిర్‌పోర్టులను ప్రైవేటు పరం చేసిన తర్వాత గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా రవాణా చేస్తున్నారని ఆదానికి చెందిన ముద్ర పోర్టులో 3000 కోట్ల డ్రగ్స్ పట్టుబడిన కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే దేశంలో డ్రగ్స్ గంజాయిని నిషేదించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డ్రగ్స్ గంజాయికు వ్యతిరేకంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి రాఘవేంద్ర ,జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్, డివైఎఫ్ఐ మాజీ నాయకులు జిఎస్ గోపి, బి వెంకటేష్, ఎస్ అజయ్, ఆర్ ఎన్ రమేష్, చంటి, చందు, కర్ణాకర్, నేపాల్ కురుమన్న, శ్రీను, అజయ్, ప్రకాష్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణ స్వామి బ్రహ్మోత్సవాలు

శ్రీకృష్ణ స్వామి దేవాలయం

మల్దకల్ ఆగష్టు 25 ప్రభాతవార్త: మల్దకల్ మండల్ కేంద్రంలోని సద్దలోని పల్లి గ్రామంలో 26 నుంచి స్వయంభు శ్రీకృష్ణ స్వామి బ్రహ్మోత్సవాలు 28 వరకు, కృష్ణ, తుంగభద్ర నదుల నడుమ నున్న నడిగడ్డ ప్రాంతంలో అనేక తీర్థ క్షేత్రాలకు శ్రీకృష్ణ స్వామి దేవాలయం నిలయమై విలుసిలుతున్న గద్వాల్ జిల్లా మల్దకల్ మండల్ పరిధిలోని పల్లె వాడలో సద్దలోని పల్లి లోని స్వయంభుగా వెలసిన శ్రీకృష్ణ మహాత్ముడు ఎంతో పేరు ప్రఖ్యాంతులు పొందింది. గోపాల కృష్ణుడిగా పిలవబడుతూ భక్తుల కోరికలను తీరుస్తూ ఎందరో ఇక్కడ ఇలా వెలుపులుగా పూజలు అందుకుంటూన్నాడు. ఈ మహాత్ముడు చరిత్ర 400 సంవత్సరాల కిందట గద్వాల ఐజ రహదారుల మధ్య మల్దకల్ క్షేత్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో సద్దలోనిపల్లి అనే గ్రామంలోపుట్టు శీలతో వెలిసినాడు (స్వయంభుగా ఉద్భవించినాడు). పూర్వం బంట్రోతు కులస్తుల పొలాల దగ్గర మల్లెపూలు గుండ్ల నడుమ కలిమి సొదల్లో ఇంపు సంపైన కలిమి పొదులు ఉండేవి,అక్కల ఊరు అమరవాయి గ్రామంలో ఒక జమీందారుకు పెద్దగా ఆవుల మంద ఉండేది. ఆయన దగ్గర పశువులను కాసే గొల్ల పిల్లవాడు బంట్రోతు కులస్తుల పొలాల వద్ద ఆ కలిమి పొదల దగ్గర ఆవులను కాసేవాడు మేపే వాడు. ఆవుల మందలో ఒక మంచి ఆవు సౌందర్యం కలిగిన ఆవు మంచి లక్షణాలు కలిగిన ఆవు సమృద్ధిగా పాలు ఇచ్చేది. ఆ ఆవు పుట్టాదగ్గరికి వెళ్లి పుట్టలో పడేటట్టు పాల దారలు కురిసేది. ఆ ఆవు మళ్లీ వచ్చి ఆవు మందుల కలిసి మేసేది. అది ఇంటిదగ్గర పాలు క్రమంగా ఇవ్వడం మానుకొన్నది. ఆవులు కాసే జీతగాన్ని ఆవుల యజమాన్ని ఏంరా. ఈ ఆవు పాలు ఇవ్వడం లేదు అని అడిగే వాడు, ఆవుల మంద కాసే గొల్ల పిల్ల వాడు మరుసటి రోజు ఆవును గమనించాడు గమనించిన విషయాన్ని జడీందారికి విన్నవించాడు, ఆ జమీందారీ, ఆ మల్లెపూల గుండ్ల నడుమ ఎందుకు ఆవు పోతుం ది ఎందుకు అక్కడ ఏదో మహిమ ఉంది అన్నట్టు గమనించాడు. ఆ మల్లెపూల గుండ్ల నుండి భూమిని తవ్వించాడు తవ్విస్తూ కుంటల బావిల శివరాములు పొలాల నుండి జివ్వు చెట్టు వరకు తవ్వి స్తే శ్రీ కృష్ణ రూపంలో అందమైన రూపంలో ఒక విగ్రహం శీలా కనిపించింది. అప్పుడు శ్రీకృష్ణ మహాత్ముడు గోపాల బాలుడు ఉన్నట్టు ఉన్నాడని ప్రజలు తండోపతండాలుగా వచ్చిస్వామి వరికి పూజలు మొదటు పెట్టారు.శ్రీకృష్ణ అష్టమికి ఒక్కడ మూడు రోజులు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఇక్కడ ఉట్లు కోడుతారు. భక్తులకు సౌకర్యార్థం దేవదాయశాఖ కళ్యాణ మండపాలు, ఉండడానికి గదులు, కట్టించారు. ఒక్కడ ప్రత్యేకమైన స్వామికి జమ్మిపత్తెర, పూలు రాలుపు తాడు స్వామివారి ఆశీస్సులు తరతరాలుగా భక్తులకు నమ్మకం. రాయల సీమ,కర్ణాటక, కోస్తాంధ్ర, తెలంగాణ, ఈ ప్రాంతాల నుండి ఇక్కడ స్వామి వారికి రావడం ప్రత్యేక విశేషం. 26 నుండి బ్రహోత్సవాలు ప్రతిసంవత్సరం శ్రవణ మాసంలో చివరి నెలలో జరుపుకునే శ్రీకృష్ణ స్వామి వేడుకలు ఘనంగా జరు గుతాయని ఆయన చైర్మన్ మల్లక్క,రామకృష్ణ, ఆలయ ఈవో పురందర తెలిపారు. 26రాత్రి సోమవారం 12 గంటలకు శ్రీకృష్ణ స్వామి జననం. 27న మంగళవారం రాత్రి 11 గంటలకు ఉట్లు ఉత్సవం, రాత్రి 12 గంటలకు రథోత్సవం, 28 పల్లకి సేవ సర్కార్ సేవ పర్యట పద్యాలు తదితర కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

ఏకలవ్యలో బాలికల వసతి గృహం ప్రారంభం

ఏకలవ్య బాలికల వసతి గృహం

వెల్దండ, ఆగస్టు25 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్ర సమీపంలో గుండాల రోడ్డులో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షి పాఠశాలలో బాలికల వసతి గృహాన్ని ఆదివారం పాంశాల ప్రిన్సిపాల్ ప్రదీప్‌కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన ప్రదేశంలో పాఠశాల ఉండటం, విద్యార్థుల చదువుల ఏకాగ్రతకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. గతంలో వసతి గృహం లేక కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ప్రస్తుతం నూతన భవనంలో వసతి గృహాన్ని ఏర్పాటు చేసుకొని ప్రారంభించుకోవడంతో ఇబ్బం దులు పరిష్కారమయ్యాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు సుమన్, భాస్కర్, రాహుల్, రాణి, అరుణ, ప్రియ, గజేందర్‌తో పాటు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారు.

ఏకీకృత పెన్షన్ విధానం మరో మోసమే..

టీఎస్ యుటిఎఫ్

మహబూబ్‌నగర్, ఆగష్టు 25 ప్రభాతవార్త: సిపిఎస్ స్థానంలో ఏకీకృత పెన్షన్ (యుపిఎస్) పేరిట కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్ విధానం మసిపూసి మారేడుకాయ చేయడమేనని, దానిని అంగీకరించేది లేదని, ఉద్యోగ ఉపాధ్యాయులను మరోసారి మోసం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పన్నాగం పన్నిందని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే ఏకైక పరిష్కార మార్గంఅని తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కె.రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త పేరుతో ఇచ్చినప్రకటనకు స్పందిస్తూ ఈ ప్రకటనను టిఎస్ యుటిఎఫ్ నాయకులు విడుదల చేశారు. 25% సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు 50% పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60% ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని ప్రకటించినప్పటికి చందాతో కూడిన పెన్షన్ ఇస్తామని ప్రకటించినప్పటికి చందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దుచేసే విషయాన్ని ప్రస్తావించకపోవడం పైగా సిపిఎస్ లేదా యుపిఎస్‌లో చేరడం ఐచ్చికంఅని పేర్కొనడంలోనే అసలు మోసం ఉందన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి మరొక పేరు మాత్రమే ఏకీకృత పెన్షన్ విధానం అని దీనిలో పెద్దగా మార్పుఏమి లేదని, ఉద్యోగ ఉపాధ్యాయులు తమ జీతం నుండి చందా చెల్లిస్తేనే పెన్షన్ ఇచ్చే విధానమేనని, ఒక్క రూపాయి చందా చెల్లించకుండానే సర్వీసును బట్టి 50% పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ఘాటించాల్సిందేనని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు కరాటే పోటీలు

విద్యార్థులకు బెల్టులు అందజేసిన దృశ్యం

మక్తల్, ఆగష్టు 25 ప్రభాతవార్త: మక్తల్ పట్టణంలో ఆదివారం డ్రాగన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొనగా వారికి ప్రతిభ ఆధారంగా గ్రేడింగ్ ఇచ్చి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకులు సాలంబిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అంబ్రేష్, మాజీ ఎంపిటిసి లక్ష్మణ్, కో ఆప్షన్ మెంబర్ శంషుద్దిన్, అంజన్ ప్రసాద్, ఎండి సలీం,అశోక్‌కుమార్,అనిల్, మక్తల్ బ్లాక్ బెల్ట్ మాస్టర్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అలుగు పారుతున్న బలీదుపల్లి చెక్‌డ్యామ్



అలుగు పారుతున్న బలీదుపల్లి చెక్‌డ్యాం

అడ్డాకుల,ఆగష్టు 25 ప్రభాతవార్త: గత నాలుగు రోజుల నుండి అడ్డాకుల మండలంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని వర్ని ముత్యాలంపల్లి బలీదుపల్లి చెక్ డ్యామ్‌లు నిండి అలుగు పారడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కెఎల్ఐ ద్వారా వస్తున్న నీటితో రావులపల్లి, నిజలాపూర్, గౌరీదేవిపల్లి, చెక్ డ్యాములు నిండి కందూరు పెద్దవాగుపై మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సహకారంతో శాఖాపూర్ దగ్గర నూతనంగా నిర్మించిన చెక్‌డ్యామ్ మొదటిసారి నుండి అలుగు పారుతుంది. ఈసందర్భంగా వాగు పరిసర ప్రాంతాల రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భ

30ఏండ్ల కలయిక

- జడ్చర్ల సెయింట్ ఆగ్నేస్ 1993-94 బ్యాచ్ ఏడో తరగతి విద్యార్థుల రీయూనియన్

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో 1993-94 బ్యాచ్ ఏడోతరగతి విద్యార్థులు

జడ్చర్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త: జడ్చర్లలోని సెయింట్ ఆగ్నేస్ గర్ల్స్ హైస్కూల్‌లో 1993-94 లో ఏడో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం రీ యూనియన్ నిర్వహించారు. పాఠశాలలో ఏడో తరగతి పూర్తి చేసి 30ఏండ్లు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పించిన హెడ్ మిసెస్ సిస్టర్స్ జాక్లిన్ సిస్టర్, ఆర్గనైజ్ సిస్టర్ ప్రణీత, శశికిరణ్, రాణి, షరీల్, నర్సింహాలుతో కలిపి పూర్వ విద్యార్థులు 80మంది సమ్మేళనమయ్యారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని సంతోషంగా గడిపారు. అప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల వల్లే తామంతా ఈరోజు మంచిగా స్థిరపడ్డామని చెప్పారు. ఈ సందర్భంగా గురువులను సన్మానించారు.

హే కృష్ణ ముకుందా మురారి

(మొదటి పేజీ తరువాయి)

గుజరాతీల సంప్రదాయం: గుజరాత్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమిని శ్రీజగదాష్టమి అని పిలుస్తారు. గుజరాతీల సంప్రదాయం ప్రకారం కృష్ణాష్టమి పండగకు నాలుగు రోజుల ముందునుంచే పూజలు ప్రారంభమవుతాయి. పండగకు నాలుగు రోజుల ముందు వచ్చే చవితినాడు ఆవు, లేగదూడలను ఇంటికి ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేస్తారు. బాజ్రీ పిండితో రొట్టెలను తయారు చేసి వాటికి ఆహారంగా అందిస్తారు. కృష్ణుడు గోవులను సంరక్షించేవాడు. అందువల్ల గుజరాతీలు గోవులను ప్రత్యేకంగా పూజిస్తారు.అన్నం తినకుండా రెండ్రోజుల ముందు గానే మిఠాయిలు, ఫలహారాలు,కార, చుడువా, గారెలు వంటివి తయారు చేసుకుంటారు. ప్రత్యేకంగా మినపప్పు పిండితో తయారు చేసి అడిది పేరుగల మిఠాయిలు తయారు చేస్తారు. ఒకరోజు ముందు నుంచే ఉపవాస దీక్షలు పాటిస్తారు.

యాదవుల సామూహిక వేడుకలు: కృష్ణుడు అనగానే యాదవు లు గుర్తుకొస్తారు.ఆ కులస్థులు కృష్ణుడిని కులదైవంగా కొలుస్తూ వస్తున్నారు. కృష్ణాష్టమి రోజున ప్రత్యేక పూజలు చేసి గ్రామాల్లో, పట్టణాల్లోనూ వేడుకలు జరుపుకోవడం ఆనవాయి తీగా వస్తోంది. యాదవులు అత్యధికులు కలిగిన గ్రామాల్లో కృష్ణాష్టమికి ఒకరోజు ముందు నుంచే ఈ వేడుకల్లో నిమగ్నమవుతారు. అర్ధరాత్రి నుంచి వేడుకలను ప్రారంభిస్తారు. కృష్ణాష్టమి రోజున ఊయలలో కృష్ణుడి ప్రతిమను ఉంచి కనుల పండవగా జన్మదిన వేడుకలు నిర్వహిస్తారు. తమ చిన్నారులను కృష్ణుడు, గోపికల వేషధారణలతో అందంగా అలంకరిస్తారు. కృష్ణుడి ప్రతిమకు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ముగింపు ఘట్టంగా నిర్వహించి సహపంక్తి భోజనాలతో వేడుకలను ముగిస్తారు. గ్రామాల్లోనూ ఊరేగింపులు చేసి ఆలయాల వద్ద కుల పెద్దచేత ఉట్టి కొట్టించడం, సామూహిక భజనాలు నిర్వహిస్తుంటారు. ఈ వేడుకల్లో గ్రామాల్లోని ఇతర కులస్థులు సైతం పాలుపంచుకోవడం పండగకు మరింత వన్నె తెస్తోంది.

తిరుమల శ్రీవారి సన్నిధిలో: తిరుమల ఆలయంలో శ్రీనివాసుని పక్కనే రజతమూర్తి శ్రీకృష్ణుని విగ్రహం పూజలందుకుంటూ ఉంటుంది. 11వ శతాబ్దానికి పూర్వమే కృష్ణుడి విగ్రహం ఉన్నట్లు శాసనాలు చెబుతున్నాయి. కృష్ణాష్టమి సందర్భంగా సాయంత్రం సమయంలో శ్రీవారు ప్రత్యేకంగా కొలువుదీరుతారు. ఈ కొలువును గోకులాష్టమి ఆస్థానం అని వ్యవహరిస్తారు. సర్వాలంకార భూషితుడైన స్వామి సర్వభూపాల వాహనంలో ఆస్థానానికి విచ్చేస్తారు. పౌరాణికులు భాగవత పురాణంలోని శ్రీ కృష్ణావతార ఘట్టాన్ని చదివి వినిపిస్తారు. మరునాడు నాలుగు మాడవీధుల్లో శ్కోత్సవం (ఉట్ల పండుగ) కోలాహలంగా జరుగుతుంది. ఇది కృష్ణుడి బాల్యక్రీడకు సంబంధించి వేడుక.

స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

బలపడినప్పుడే తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే పార్టీ సభ్యత్వాలు పెరగాలని, మెంబర్‌షిప్ ఎక్కువగా చేసిన వారే బూత్ అధ్యక్షులుగా ఉంటారని చెప్పారు. ప్రస్తుతం ఎన్నికలు వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలి, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు వివరించి సభ్యత్వాలు పెంచాలని సూచించారు. పార్టీ పదాధికారులు కీలక పాత్ర పోషించాలని, ఒక యజ్ఞంలా పార్టీ సభ్యత్వాలు చేయించాలన్నారు.

నేను గెవలనన్నారు...కార్యకర్తలు పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధ్యమేనని తెలంగాణా పీఠం బిజెపిదే అవుతుందని ఎంపి డికె అరుణ ధీమా వ్యక్తం చేశారు. 7 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. పట్టుదలతో కార్యకర్తలతో కలిసి మనమంతా గట్టిగా పనిచేశాము అందుకే ఇవాళ గెలిచాము, నిలిచామని ఉదాహరణగా చెప్పారు. గ్రామాల్లో ప్రజా సమస్యలలో పరిష్కారంలో చొరవ చూపాలని, రాజకీయాల్లో సేవను అలవర్చుకోవాలన్నారు. బంగ్లాదేశ్ పరిస్థితులను చూసి మన మంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి, పాండురంగారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

బోనమెత్తిన పల్లెలు

(మొదటి పేజీ తరువాయి)

బోనాల వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహించారు.ఈసందర్భంగా నిర్వాహకులుఆలయకమిటీ సభ్యులు ఆమెను సన్మానించారు.జడ్చర్ల మండంలోనికోడ్గల్‌గ్రామంలోమహంకాళిబోనాలఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

మూడున్నర దశాబ్దాల కలయిక

అపూర్వ సమ్మేళనం నిర్వహించిన మోడల్ బేసిక్ పాఠశాల 1989,90 బ్యాచ్ విద్యార్థులు

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 25 ప్రభాతవార్త : ప్రభుత్వ మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయులు ఎంఎ బాసిత్ ఆధ్వర్యంలో చేపట్టగా 34 సంవత్సరాల అనంతరం 1989,1990 సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన సమావేశంలో నాటి బోధన సిబ్బంది కృష్ణయ్య, మధుసూదన్‌రావు, బాల్‌రెడ్డి, సిద్దన్న, రాఘవేంద్రచారి, సువర్ణ, లత, భానుమూర్తి, పిఈటి హమీద్‌లను విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు వివిధ హోదాల్లో వివిధ ప్రాంతాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడడం చాలా సంతోషం ఇస్తుందని ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు మాట్లాడుతూ ఈ సమ్మేళన కార్యక్రమానికి హాజరైనందున చాలా గర్వంగా, ఆనందంగా ఉందని, పాత జ్ఞాపకాలను మరోసారి నెమరు వేసుకున్నారు. చంద్రమోహన్ ముందుకు వచ్చి అందరిని ఒకే వేదిక వద్ద కలిపి ఎంతో కృషి చేశారని ప్రత్యేకంగా చంద్రమోహన్‌కు విద్యార్థుల తరపున అందరు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో 150 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాలకు ఫర్నీచర్ వితరణ చేశ్శారు. ఈ కార్యక్రమాన్ని చంద్రమోహన్, సునిల్ దతెందర్, రాఘవచారి, జ్యోతి, రాధా, రాణి, గీతారెడ్డి, తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలి

- **మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**
- **నవరాత్రి ఉత్సవాలకు పూర్తి సహకారం**
- **మహబూబ్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సమావేశంలో ఎంపి డికె అరుణ**

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు25 ప్రభాతవార్త: వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఆదివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని గణేష్ భవన్‌లో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవ సమితి సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ధార్మిక కార్యక్రమాల్లో రాజకీయ ప్రమేయం ఉండరాదని, ప్రజలకు ఇబ్బందులు కల్పించకుండా స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే అవకాశం డిసెంబర్ 3 నాడే మీకు వచ్చిందని, గ్రూపులు, వర్గాలు చేయరాదని ఆయన సూచించారు. ఐకమత్యంతో సామరస్యంగా ఇబ్బందులు లేకుండా పండగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. నియమ నిష్టలతో గణేష్ మండపాలలో పవిత్రంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలు చేయకుండా మంచి సంకల్పంతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ నంబర్ కోసం వచ్చిన వారికి ఏదైనా ఒక కట్టుబాట్లు చేయాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులను కోరారు. అందరం ఇక్కడే పుట్టాం ఈ మట్టిలోనే కలిసిఓయే వాళ్లం. కుల మతాలకతీతంగాకలిసి కట్టుగా పండగలు, పర్వదినాలు జరుపుకోవాలని ఆయన యువతను ఉద్దేశించి చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మద్ది యాదిరెడ్డి, లక్ష్మణ్ యాదవ్, సుధాకర్‌రెడ్డి, గోపాల్‌యాదవ్, అబ్దుల్ హక్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విజ్ఞాలు తొలగాలి.. వికసిత్ భారత్ సంకల్పం సిద్ధించాలి

◆ మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ

వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న ఎంపి

సమస్త విజ్ఞాలు తొలగాలని ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పం సిద్ధించేలా ఆ వినాయకుడి ఆశీర్వాదాలు ఉండాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ ఆకాంక్షించారు. మహబూబ్‌నగర్ గణేష్ భవన్‌లో విహెచ్‌పి, గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శాంతి యుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. సర్వ విఘ్నాలు, ఇబ్బందులు తొలగించే వినాయ కుడిని పూజించే నవరాత్రి వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను మోదీ చేకూరేలా మోడీని ఆ వినాయకుడు ఆశీర్వదించాలని కోరారు.

బిజెపి సభ్యత్వ నమోదు పండగలా జరుపుకుందాం!

◆ మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ

మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

మహిళా సభ్యులతో ఎంపి డికె అరుణ

నారాయణపేట టౌన్,ఆగష్టు 25 ప్రభాతవార్త: నారాయణపేట భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఒక పండగలా జరుపుకోవాలని పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ అన్నారు. ఆదివారం నారాయణపేట శ్రీలక్ష్మి బాంకెట్ హాల్లో జరిగిన పార్టీ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపి డికె అరుణతో పాటు రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని అందరిని ఆకట్టుకుని సభ్యత్వ నమోదు సంఖ్యను పెంచాలని దాని కొరకు జిల్లా, మండల కమిటి సభ్యత్వ కమిటీలు పూర్తి స్థాయిలో పనిచేయాలని డికె అరుణ, రాష్ట్ర మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు గీతామూర్తి, ఉద్యమ నాయకుడు నాగురావు నమోజీ తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగినపార్టీగా బిజెపి గిన్నిస్ బుక్ రికార్డు పొందింద న్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని ఆదరించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి రాణించాలంటే ప్రజలపక్షాన ఉండి పని చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పరిపాలనలో ప్రజలు విసిగి పోతున్నారన్నారు. హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు.సెప్టెంబర్17 తెలంగాణ విమోచన దినోత్స వాన్ని అధికారికంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ కన్వీనర్ లక్ష్మికాంత్‌రెడ్డి,కో కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, కెంచె శ్రీనివాసులు, ప్రసన్న బలరాంరెడ్డి, పున్నంచంద్ లాహోటి, జిల్లా ప్రధాన కార్యదర్శులు రఘురామయ్యగౌడ్,భాస్కర్, లక్ష్మీశ్యామ్ సుందర్, జికె నర్సింలు తోపాటుమండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు రావాలి

- **ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**
- **అంతర్‌జిల్లా బాస్కెట్ బాల్ చాంపియన్‌షిప్ 2024 టోర్నమెంట్ ప్రారంభం**
- **హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడా వ్యవహారాల సలహాదారు ఎపి జితేందర్‌రెడ్డి**

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, ఏపి జితేందర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 25 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో ఆదివారం 5వ అంతర్‌జిల్లా బాస్కెట్ బాల్ చాంపియన్‌షిప్ 2024 టోర్నమెంట్‌కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా పతాకం ఆవిష్కరించారు. వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ చేయగా, క్రీడాకారుల చేత గౌరవ వందనం స్వీకరించి బాస్కెట్ బాల్ చాంపియన్‌షిప్ పోటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడా వ్యవహారాలు సలహాదారు ఎపి జితేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందుకే అసెంబ్లీ బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులను వెలికి తీసేందుకు త్వరలో సీఎం కప్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా వ్యవహారాల సలహాదారు ఎపి జితేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఎన్‌పి వెంకటేష్, డిఫైఎస్ఓ శ్రీనివాస్, లక్ష్మణ్ యాదవ్, జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు జాకీర్ అడ్వకేట్, ప్రధాన కార్యదర్శి నసరుల్లా హైదర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

టిఎన్జీఓ భవనం ప్రైవేట్ వ్యక్తులది కాదు

గద్వాల ఆగష్టు 25, ప్రభాతవార్త: ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి కోట్ల విలువ చేసే టీఎన్జీవో భవనం పేరిట వార్తా దినపత్రికలో వచ్చిన వార్తపై విచారించి నట్లు తహసీల్దార్ కర్ణాకర్ తెలిపారు. ఇట్టి భవనం ప్రభుత్వ భూమిలో కాక, ప్రైవేట్ పట్టాభూమి యజమాని నుండి పూర్వ టిఎన్జీవో ఉద్యోగులు కొనగోలు చేశారన్నారు. కొనుగోలు చేసి 1999లో గద్వాల మున్సిపాలిటీ ద్వారా టీఎన్జీవో యూనియన్ పేరిట నమోదు చేయబడిదన్నారు.వారి అనుమతిలో భవన నిర్మాణం చేయబడిందని, ఇది తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం యొక్క ఆస్తి అని గద్వాల తహసీల్దార్ తెలిపారు.

ఘనంగా బీఆర్ఎస్ నాయకుడి జన్మదినోత్సవం

భూత్పూర్,ఆగష్టు 25,ప్రభాతవార్త : భూత్పూర్ మండలం తాటిపర్తి బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మిట్ట పర్వతాలు జన్మదిన వేడుకలు ఆదివారం భూత్పూర్‌లో పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు బీఆర్ ఎస్ భూత్పూర్ మండల కమిటీ అధ్యక్షుడు,మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వ రాజ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మిట్ట పర్వ తాలుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లా డుతూ మిట్ట మొదట్నుంచి పార్టీనే అంటిపెట్టుకుని ఉంటూ తాటిపర్తిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వర్తించారని అన్నారు. గ్రామానికి చెందిన మిట్ట పర్వతాల్లాంటి నాయకులు బీఆర్ఎస్‌కు చాలా అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,మేకల సత్యనారాయణ, గడ్డం రాములు, సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్, సత్తూర్ సదానంద్‌గౌడ్,సత్తూర్ తిరుపతయ్యగౌడ్, బాల్‌రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

కరుణ రూపిణి... కరుణించు తల్లి

- **అంగరంగా వైభవంగా అమ్మవారి ఉత్సవాలు**
- **కోలాహలంగా మారిన గెల్వలాంబ మాత కోవెల**
- **భక్తులను కనువిందు చేసిన పోతురాజుల విన్యాసం**

బోనాలతో మహిళలు

పోతురాజుల విన్యాసాలు

వంగూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త: తల్లి బైలెల్లినాదో... అమ్మ బైలెల్లినాదో అంటూ శ్రీ గెల్వలాంబ మాత అమ్మవారి భక్తులు బోనాలు, గండ ధీపాలు తలపై మోసుకుంటూ గ్రామంలోని పుంవీధుల గుండా బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా వచ్చిన వారికి ఆలయ చైర్మన్ వెంకటస్వామి స్వాగతం పలికారు. అమ్మవారికి నైవేధ్యాలను సమర్పించారు. అమ్మవారికి నిష్ట నియమాలతో, భక్తి శ్రద్ధలతో ఉపవాసం చేస్తూ అమ్మవారికి నైవేధ్యాలను సమర్పిస్తే... కలకాలం అమ్మవారి దీవెనలు కలుగుతాయనే ఆశతో అమ్మవారి ఉత్సవాలకు భారీ ఎత్తున భక్తులు హాజరయ్యారు. రెండో రోజు వంగూరు, వెలుమలపల్లి, ఉల్లంపల్లి, మాచినోనిపల్లి, వెంకటాపూర్ గ్రామాలకు చెందిన మహిళలు వివిధ అలంకరణలతో బోనాలను తయారు చేసి అమ్మవారి ఆలయం చుట్టు తిరుగుతూ, పోతురాజుల విన్యాసాలతో కన్నుల విందుగా పండుగ ఉత్సవాలను నిర్వహించారు. ప్రతి ఏటా తెలంగాణ సాంస్కృతి సంప్రదాయంగా అమ్మవారికి ముడుపులు, మొక్కులను అప్పగిస్తే తమ కుటుంబాలకు ఏ కష్టం రాకుండా చల్లగా చూస్తూ కరుణిస్తుంది మా తల్లి అంటూ అమ్మవారికి ముడుపులు చెల్లించారు. అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా మాజీ జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రాంతంలో అమ్మవారిని తలుచుకొని ఏ పని మొదలు పెట్టిన విజయవంతంగా జరుగుతుందనే ఆశతో అమ్మవారి దీవెనల కోసం హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలతో పాటు పలు గ్రామాలకు చెందిన ఆడపడుచులు అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి వచ్చారు. ఆదివారం బోనాలతో పాటు యువకులు కాడేద్దుల బండ్లనువివిధ అలంకరణలతో తయారు చేసి అమ్మవారి ఆలయం చుట్టు తిప్పుతూ కోలాహలంగా మారింది. అమ్మవారి బోనాలను తిలకించేందుకు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు వేలాదిగా తరలివచ్చారు. అమ్మవారి కరుణ ఉంటే ఎంతటి పని అయిన సులువుగా సాగుతుందనే నమ్మకంతో అమ్మవారిని కోరిన కోర్కెలు తీరితే వచ్చే సంవత్సరం బోనం, గండ దీపాలు చేస్తామని పలువురు భక్తులు అమ్మవారిని వేడుకుంటున్నారు. అమ్మవారి కరుణ కోసం భక్తులు వివిధ రకాలైన ముడుపులను చెల్లించారు. ఈ ప్రాంత ప్రజలు, రైతులు సుఖ సంతోషాలతో ఉండే విధంగా చూసి వర్షాలను కురిపించి రైతన్నల మదిలో ఆశలు నింపే విధంగా చూడు తల్లి అంటూ అమ్మవారిని దర్శించుకుంటున్నారు. వంగూరు మండల కేంద్రానికి చెందిన పద్మశాలీ, రెడ్డి, బోయ, గౌడ కులస్థులు, యాదవుల వారి ఆధ్వర్యంలో తీసిన బోనాల ముందు హిజ్రాలు బోనాలు ఎత్తుకొని పలువురిని కనువిందు చేసేలా నృత్యాలు చేశారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

బోనాలతో మహిళలు, అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి

ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- **రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించిన ట్రాఫిక్ పోలీసులు**

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

నారాయణపేట టౌన్,ఆగష్టు 25 ప్రభాతవార్త: ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ పోలీస్ నరేష్ అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ కానిస్టేబుల్ నరేష్ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికావద్దన్నారు. సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుందని జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఎక్కువ ఉంది. వాహనదారులు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని, వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్‌బెల్టుధరించాలన్నారు.వాహనదారులు మెయిన్ రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదని, టూ వీలర్స్‌పై ఇద్దరికి మించి ప్రయాణించరాదని ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను, కూలీలను ఎక్కించుకోరాదన్నారు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంత వరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలని డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడరాదన్నారు. రాష్ డ్రైవింగ్ చేయరాదని, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి వారికి సహకారించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు గోవిందర్‌రెడ్డి, వాహనదారులు పాల్గొన్నారు.